



# ఆకాంక్ష
తెలుగు డైలీ దినపత్రిక



రిపోర్టర్లు కావలెను

'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను

Web Site : akankshanews.com
M: akankshanewsdaily@gmail.com


ఆకాంక్ష డైలీ దినపత్రిక

స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

ఎడిటర్ : పెనగోండ సతీష్, సెల్ : 8333818121
చీఫ్ ఎడిటర్ దాట్ల జెమ్స్‌రెడ్డి సెల్ : 9059188532



ప్రచురణ : తెలంగాణ | శనివారం 03-5 - 2025 | సంపుటి :1 | సంచిక :146 | పేజీలు : 8 | వెల : 5-00

# కాళేశ్వరం ప్రాజెక్టు రేపటి తెలంగాణ జీవధార

- రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలి
- కేసీఆర్‌కు పేరొస్తదనే ప్రాజెక్టును బలిపెడుతున్నరు
- రాజకీయ లబ్ధి కోసమే సీఎం రేవంత్ దుష్ప్రచారం
- ప్రాజెక్టును పునరుద్ధరించాలి
- మాజీ మంత్రి హరీశ్ డిమాండ్
- కాళేశ్వరంపై దేశ్‌పాండే రచించిన పుస్తకావిష్కరణ
- అద్భుత విజయాలను సాధించాం: నిరంజన్‌రెడ్డి
- మళ్లీ జలసాధన పోరాటాలు చేయాలి: ప్రకాశ్



ముఖ్యమంత్రిగా కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు రేపటి తెలంగాణ జీవధార అని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టంచేశారు. ఆ ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రచారమంతా పచ్చి అబద్ధమని మండిపడ్డారు. రాజకీయ లబ్ధికోసమే ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని, రైతాంగం ప్రయోజనాలను బలిపెడుతున్నారని ధ్వజమెత్తారు. ఇకనైనా ప్రాజెక్టును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సాగునీటిరంగ నిపుణులు శ్రీధర్‌రావు దేశ్‌పాండే రచించిన 'కాళేశ్వరం ప్రాజెక్టు : ప్రశ్నలు-విమర్శలు - వక్రీకరణలు-వివరణలు' 'సాగునీటి రంగంలో తెలంగాణ పదేండ్ల ప్రస్థానం' పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం నాంపల్లి తెలుగు యూనివర్సిటీలో కొనసాగింది.

మిగతా 2లో

హైదరాబాద్, మే2 (ఆకాంక్ష న్యూస్) తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డితో కలిసి మాజీ మంత్రి హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న వక్రీకరణలను, ఏడాదిన్నర పాలనలో కాంగ్రెస్ పార్టీ సాగునీటి రంగాన్ని దెబ్బతీసిన విధానాలను ఈ సందర్భంగా హరీశ్‌రావు తీవ్రంగా ఎండగట్టారు. కేసీఆర్ నేతృత్వంలోని పదేండ్ల బీఆర్ఎస్ పాలనంలో తెలంగాణ సాగునీటి విజయ ప్రస్థానాన్ని గుర్తుచేశారు. కమిషన్లు, కమిటీల పేరిట ప్రభుత్వం ముప్పేట దాడిచేస్తున్న ఈ సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై వాస్తవాలను, తెలంగాణకు ప్రాజెక్టు ఎంత అవస రమో వివరిస్తూ పుస్తకాలను తీసు కొచ్చిన రచయిత శ్రీధర్‌రావును దేశ్‌పాం డేను అభినందించారు.

## కాంగ్రెస్ రంగు తేలిపోయింది

- ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం
- బిజెపితో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు
- హరీష్ సమక్షంలో పలువురు బిజెపి కార్యకర్తల చేరిక



## తెలంగాణ నమూనానే దేశానికి ఆదర్శం కావాలి

- సామాజిక, ఆర్థిక, విద్యారంగాల్లో
- వెనకబాటుతనం గుర్తింపునకు కులగణన జరపండి
- మోదీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు
- పహల్గాంపై ఇంకెంతకాలం మౌనం?: సీడబ్ల్యూసీ
- కులగణనపై గతంలో మా డిమాండ్‌ను
- వ్యతిరేకించారు.. రాహుల్ ఒత్తిడి వల్లే దిగివచ్చారు
- ఈ క్రెడిట్ పూర్తిగా రాహుల్‌గాంధీదే: ఖర్గే

2 లో



## పాలమూరుకు ద్రోహం చేస్తున్న రేవంత్

పాలమూరు-రంగారెడ్డిపై అడ్డు ముందు పడదే మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శలు



2లో

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ

బిసి బిల్లు ఆమోదించినందుకు పొన్నం తదితరలు కృతజ్ఞతలు



హైదరాబాద్,మే2 (ఆకాంక్ష న్యూస్)
కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి కృతజ్ఞతలు తెలియ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వంలో గవర్నర్‌ను కలిశారు. బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు.

- మిగతా 2లో పేజీలో

## కేరళలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

- డీప్ వాటర్ సీపోర్టును ప్రారంభించిన ప్రధాని
- మోడీకి స్వాగతం పలికిన కాంగ్రెస్ నేత శశిథరూర్
- థరూర్‌ను చూసి కొందరికి నిద్ర పట్టదంటూ మోడీ చురకలు




తిరువనంతపురం,మే2 (ఆకాంక్ష న్యూస్)
కాంగ్రెస్ నేత శశిథరూర్ కేరళలో ప్రధాని మోడీ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిపై మోడీ సెటైర్లు వేసారు. ఇది చూసి కొందరికి నిద్రపట్టదని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం కేరళలో పర్యటించారు. తిరువనంతపురం సమీపంలో రూ.8,900 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన విఝింజమ్ ఇంటర్నేషనల్ డీప్‌వాటర్ మల్టీపర్పస్ సీపోర్టును ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తిరువనంతపురం ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హాజరయ్యారు. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ.. ప్రతిపక్ష పార్టీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఈ ఫొటో చూసి కొందరికి నిద్ర పట్టదని ఎద్దేవా చేశారు.ఈ రోజు శశిథరూర్ ఇక్కడ ఉన్నారు. ఈ ప్రోగ్రామ్ కొందమందికి నిద్ర లేని

- మిగతా 2లో పేజీలో

## దోస్త్ నోటిఫికేషన్ విడుదల




నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

2 లో

## హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు



8న ప్రారంభించనున్న సీఎం రేవంత్

2 లో

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ



ఇంకా గవర్నర్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరలు ఉన్నారు. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం
రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్చి 18 శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఆ మరుసటి రోజు మంగళవారం వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన అనంతరం వాటిని ప్రభుత్వం గవర్నర్‌కు పంపారు. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025', 'తెలంగాణ బీసీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లుబిల్లు-2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటు-లో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు- బిల్లుల్లో పేర్కొంది. న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటు-ంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు-ఉభయ సభలు ఆమోదించాలి. అప్పుడు మాత్రమే అవి రాజ్యాంగంలోని షెడ్యూల్-9లో చేరి, వాటికి రాజ్యాంగ రక్షణ లభిస్తుంది.

## వచ్చే ఏడాది జనవరి 1న అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ప్రారంభం

అమరావతి, భీమోదయం: క్వాంటం కంప్యూటింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ముందువరుసలో నిలపాలని పట్టుదలగా ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చే జనవరి 1న అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించారు. శుక్రవారం ఉండవల్లి నివాసంలో ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐబీఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, లార్సన్ %ఉ% టూబ్రో సంస్థలతో ఎంవోయూ కుదుర్చుకుంది. దీంతో అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణం కానుంది. దేశంలోనే తొలిసారి ఐబీఎం అతిపెద్ద క్వాంటమ్ కంప్యూటర్ 156 క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్ కలిగిన 'క్వాంటం సిస్టం 2'ని అమరావతిలో నెలకొల్పనుంది.

## పాలమూరుకు ద్రోహం చేస్తున్న రేవంత్

హైదరాబాద్,మే2 పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరిని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై ఒక్క అడుగు ముందుకు వేయకపోవడం మాతృద్రోహం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఏడాదిన్నర కాలంగా తట్టె-డు మన్ను కూడా ఎత్తని ప్రభుత్వం ప్రాజెక్టుపై ప్రాధాన్యం లేకుండా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్యాకేజీ 3లో కేవలం 8 కిలోమీటర్ల కాలువ మాత్రమే మిగిలి ఉండగా, దానికి సంబంధించిన కాంట్రాక్ట్‌ను ఆంధప్రదేశ్‌కు చెందిన టీ-డీపీ నేతకు అప్పగించడం అనుమానాస్పదమని నిరంజన్ రెడ్డి ఆరోపించారు.

## దోస్త్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్,మే2: తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు ఉన్నత విద్యామండలి 'దోస్త్' నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మూడు విడతల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించారు. మొదటి దశలో మే 3 నుంచి 21 వరకు మొదటి ఫేజ్ దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. మే 10 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. మే 29న మొదటి ఫేజ్ సీట్ల కేటాయింపు చేస్తారు. రెండోదశలో మే 30 నుంచి జూన్ 8 వరకు దరఖాస్తుల స్వీకరణ చేపడతారు. మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లు. జూన్ 13న సీట్ల కేటాయింపు ఉంటుంది. మూడోదశలో జూన్ 13 నుంచి 19 వరకు దరఖాస్తుల స్వీకరణ. జూన్ 13 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు. జూన్ 23న సీట్ల కేటాయింపు పూర్తి చేస్తారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు రేపటి తెలంగాణ జీవధార

(మొదటి పేజి (తరువాయి)



తెలంగాణపై ఆయన మమకారం, ప్రేమ.. తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు పారాలన్న తండ్లాటకు ఈ పుస్తకాలే నిదర్శమని కొనియాడారు.

కేసీఆర్‌పై రాజకీయ కక్ష
కాళేశ్వరం నిలబడితే, ఆ మంచి పనిని కొనసాగిస్తే కేసీఆర్ చరిత్ర పుటల్లో నిలిచిపోతారనే సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ కక్ష పెంచుకున్నారని హరీశ్‌రావు విమర్శించారు. రైతుల ప్రయోజనాలను, రాష్ట్ర ప్రయోజనాలను బలిపెట్టి రేవంత్‌రెడ్డి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. తాగునీటి రంగంలో కేసీఆర్ వందేండ్ల ముందుకు ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నారని, అందుకు కాళేశ్వరమే నిదర్శమని వివరించారు. నాడు తట్ట మట్టి తీయకుండా రూ.వేల కోట్లను దోచుకున్న కాంగ్రెస్సే నేడు అవినీతి అంటూ మాట్లాడుతున్నదని నిప్పులు చెరిగారు. తన పుట్టినరోజు నాడు కూడా మహారాష్ట్రకు వెళ్లి తెలంగాణ ప్రయోజనాలను, అవసరాలను వివరించి ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరించాలని కేసీఆర్ విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. సీడబ్ల్యూసీ సూచనలు, విశ్రాంత ఇంజినీర్ల నివేదికలు ఇలా అన్నివిధాలుగా ఆలోచించి తుమ్మిడిహట్టి నుంచి ప్రాజెక్టును మేడిగడ్డను మార్చారని తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద బరాజ్ కడితే గ్రావిటీ ద్వారా నీరు వచ్చేవని మాట్లాడటం అవివేకమని, అక్కడ కూడా ఎల్లంపల్లి వరకు లిఫ్ట్ ద్వారానే వస్తాయని తెలిపారు.ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ఆయకట్టు 16 లక్షలు మాత్రమేనని, నీటినిల్వ సామర్థ్యం 16 టీఎంసీలేనని, కాళేశ్వరం ప్రాజెక్టుతో 37 లక్షల ఎకరాలకు నీరందనున్నదని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని 141 టీఎంసీల నీటిని నిలువ చేసే రిజర్వాయర్లను కేసీఆర్ కట్టారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ అబద్ధాలను ప్రచారం చేస్తున్నదని, వాటిని పుస్తకం ద్వారా శ్రీధర్ దేశ్‌పాండే తిప్పికొట్టారని, వాస్తవాలను బయటపెట్టారని తెలిపారు. కాళేశ్వరం కూలిందని దుష్ప్రచారం చేస్తూనే మరోవైపు ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీటిని తరలించేందుకు రేవంత్‌రెడ్డి సరారు టెండర్లను పిలిచిందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా అజ్ఞానంతో మాట్లాడి విలువ తీసుకోకుండా సోయి తెచ్చుకోవాలని చురకలంటించారు.

2014 జూలైలోనే నాటి కేంద్ర నీటివనరుల శాఖ మంత్రి ఉమాభారతిని కలిసి కృష్ణానదీ జలాల పునఃపంపిణీ జరగాలని కేసీఆర్ పట్టుబట్టారని హరీశ్‌రావు గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి ప్రధానమంత్రిని కలిసి, వినకపోతే సుప్రీంకోర్టులో కేసు కూడా వేశారని, సుదీర్ఘకాలం పోరాడి తుదకు సెక్షన్ 3ని సాధించిన ఘనత కేసీఆర్‌దేనని కొనియాడారు. తెలంగాణకు శాశ్వత పరిషారాన్ని కేసీఆర్ చూపించారని కొనియాడారు.

## కాంగ్రెస్ రంగు తేలిపోయింది



సంగారెడ్డి,మే2 పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారిందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు చెప్పారు. ప్రజలకు కాంగ్రెస్ మోసం తెలిసిపోయిందని, రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందని చెప్పారు. ఇకపోతే భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా విస్మరించిందని హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాన అభివృద్ధిని ఆ పార్టీ పూర్తిగా విస్మరించిందన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు భాజపా నేతలు, కార్యకర్తలు ఆయన సమక్షంలో భారాసలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణకు భాజపా అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు. భారాస మొదలుపెట్టిన బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టి జహీరాబాద్ నియోజకవర్గానికి అన్యాయం చేసిందన్నారు. ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా మొత్తం సాగునీటితో సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు.

## కేరళలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం




(మొదటి పేజి (తరువాయి)

రాత్రిని మిగులుస్తుంది. ఈ సందేశం ఎక్కడికి వెళ్లాలో అక్కడికి వెళ్లిపోయిందని మోదీ చమత్కరించారు. కాగా.. గురువారం రాత్రి కేరళ చేరుకున్న ప్రధానిని థరూర్ వ్యక్తిగతంగా వెళ్లి స్వాగతించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. దిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల ఆలస్యం ఉన్నప్పటికీ.. సమయానికి తిరువనంతపురం చేరుకోగలిగా. నా నియోజకవర్గానికి వచ్చిన మోదీని సాదరంగా స్వాగతించానని థరూర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాంగ్రెస్ అధినాయత్వంతో శశిథరూర్ బంధం బీటలు వారుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. గత కొన్ని నెలలుగా థరూర్ తన సొంత పార్టీపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆ మధ్య ఓ కేంద్ర మంత్రితో ఆయన సెల్ఫీ దిగడంతో థరూర్ పార్టీ మారనున్నట్లు ప్రచారం మొదలైంది. ఇక, భారత విదేశాంగ విధానాన్ని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ పరిణామాల వేళ ఆయన మోదీతో వేదిక పంచుకోవడం చర్చనీయాంశమైంది. తిరువనంతపురం నుంచి నాలుగు సార్లు ఎంపీగా గెలిచిన శశి థరూర్ గురించి ప్రధాని నేరుగా ప్రస్తావించడం అరుదైన విషయమని చెప్పవచ్చు. అంతేకాదు ఇప్పుడు శశి థరూర్ బీజేపీలో చేరారా అనే గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు కేరళలోని కాంగ్రెస్ పార్టీలో థరూర్ స్థానం గురించి జరుగుతున్న చర్చల నేపథ్యంలో వచ్చాయి. ఇదే సమయంలో థరూర్ తన వ్యక్తిగత ఇమేజ్‌ను పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి వేరుగా ప్రాజెక్ట్ చేస్తున్నారనే అభిప్రాయం బలంగా వినపడుతోంది.

## తెలంగాణ నమూనానే దేశానికి ఆదర్శం కావాలి



న్యూఢిల్లీ, మే 2 తెలంగాణలో జరిగినట్లుగా దేశమంతటా సామాజిక, ఆర్థిక, విద్యాపరంగా వెనకబాటుతనాన్ని నిర్ధారిస్తూ కులగణన జరిపించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) డిమాండ్ చేసింది. కులగణన విషయంలో తెలంగాణ నమూనానే దేశవ్యాప్తంగా అమలు చేయాలని కోరింది. ఈ మేరకు శుక్రవారం ఇక్కడ జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో తీర్మానం చేసింది. తెలంగాణలో అత్యంత శాస్త్రీయంగా, వివిధ రంగాల్లో వెనకబాటుతనాన్ని నిర్ధారిస్తూ కులగణన జరిగిందని, మోదీ ప్రభుత్వం ఏ ప్రాతిపదికన కులగణన జరపాలని నిర్ణయిస్తుందో తెలియజేయాలని కోరింది. 50 శాతానికి మించి రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేసింది. ప్రైవేట్ సంస్థల్లోనూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబాటు తనాన్ని నిర్ధారించి రిజర్వేషన్లు ప్రకటించేందుకు వీలుగా రాజ్యాంగంలోని 15(5) అధికరణను సవరిస్తారో లేదో చెప్పాలని కోరింది. ఆర్థికంగా వెనుకబాటు తనాన్ని కూడా నిర్ణయించి పదిశాతం రిజర్వేషన్ కల్పించేందుకు 103వ రాజ్యాంగ సవరణను ఏ విధంగా అమలు చేస్తారో తెలియజేయాలని డిమాండ్ చేసింది.

## హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు

హైదరాబాద్,మే
హైదరాబాద్ నగరంలో భారీ స్పందన పొందిన హైడ్రా ఇప్పుడు ఇతర జిల్లాలకు కూడా విస్తరించేందుకు సన్నద్ధమవుతోంది. అక్రమ నిర్మాణాల కూల్చివేత, చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రత్యేక విభాగానికి ఇటీవల ప్రభుత్వం మరిన్ని అధికారాలు అప్పగించింది. ఈ నేపథ్యంలో, హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించినట్లుగా, త్వరలో ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు అనుగుణంగా 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇకపై చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములపై జరిగే అక్రమ ఆక్రమణలపై స్థానికులు లేదా అధికారులు ఫిర్యాదు చేస్తే, హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే కేసులు నమోదు అవుతాయి.

ఇప్పటివరకు సాధారణ పోలీస్ స్టేషన్లలో నమోదైన భూకబ్జా కేసులపై హైడ్రా దాడులు జరుపుతూ వస్తోంది. అయితే త్వరలోనే ఈ కేసులు సాధారణ స్టేషన్ల నుంచి హైడ్రా స్టేషన్లకు బదిలీ అయ్యే అవకాశం ఉంది.

# గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయరాదు



మంథని(ఆకాంక్ష న్యూస్) : మంథని మండలం లోని కాకర్లపల్లి గ్రామ పంచాయతీ లో శుక్రవారం గ్రామపంచాయతీ రికార్డులను,పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డివిజనల్ పంచాయతీ అధికారి కే సతీష్ కుమార్. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదని హెచ్చరించారు. శేగ్రిగేషన్ షెడ్ లో కంపోస్టు ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి, సిబ్బందికి తగు సూచనలు జరిచేసి, వైకుంఠధమం,నర్సరీని సందర్శించి వాటరింగ్ సక్రమంగా చేయుట,నీటి ఎద్దడి లేకుండా చూడలని ఆదేశించారు. గ్రామంలో ఇంటిటింకి తిరిగి పారిశుధ్య పనుల నిర్వహణ,చెత్త సేకరణ పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మంథని మండల పంచాయతీ అధికారి,పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరకపోతే పోలీసులతో కేసులు పెడతామని బెదిరిస్తున్నారు

- రామగుండంలో జాఫర్ జమానా మళ్ళీ మొదలైంది...
- ప్రభుత్వ అధికారులపైనే అధికార పార్టీ నాయకులతో పోలీస్ కేసులు పెట్టిస్తున్నారు...
- బీఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్...



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : కాంగ్రెస్ పార్టీలో చేరకపోతే కేసులు పెడతామని బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులతో కలసి వేధిస్తున్నారని రామగుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రామగుండంలో మళ్లీ జాఫర్ జమానా మొదలవుతుందని ఆనాడే చెప్పమన్నారు. రామగుండం పాలనపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పట్టు కోల్పోతున్నారని, ప్రజా పాలన గాడి తప్పుతుందని విమర్శించారు. 16 నెలలుగా ప్రతిపక్షాల నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పోలీసులతో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. జిల్లా వైద్య అధికారులు తనిఖీలకు వచ్చే ముందు వారితో మాట్లాడాల్సి ఉండేదని అన్నారు. ప్రభుత్వ అధికారులపై అధికార పార్టీ నాయకులతో పోలీస్ కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. అంతర్గం తహసిల్దార్ పై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టిన ఘటన మరువక ముందే మళ్లీ కాంగ్రెస్ నాయకులు దగ్గరుండి జిల్లా వైద్యాధికారులపై పోలీస్ కేసులు పెట్టించారన్నారు. అనంతరం ఎమ్మెల్యే వ్యవహరిస్తున్న తీరుపై ఆయన మండిపడ్డారు. ఈ విలేకరుల సమావేశంలో గాదం విజయ, కృష్ణవేణి సంధ్యారెడ్డి.అభిషేక్ రావు నారాయణదాసు మారుతీ, మురలీధర్ రావు, నీరటీ శ్రీనివాస్, నూతి తిరుపతి, తిమోతి, రత్నాకర్, కిరణ్ జీ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల మే 6 న ఫార్మసిస్ట్ పోస్టులకు జాబ్-మేళా

**100 ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీ.**



హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 6 న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. అపోలో ఫార్మసీ లోని ఫార్మాసిస్టు, అసిస్టెంట్ ఫార్మసిస్ట్ లకు చెందిన 100 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు. డీ ఫారసీ, బీ ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డిగ్రీ చేసిన 18 నుండి 35 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (%ఖజు× ఴ+దీ/వీజజ%)ఒక ప్రకటనలో తెలియజేసింది. రూ.15,000 నుండి రూ.18,000 వేలవరకు వేతనం ఉండే ఈ ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు టి. రఘుపతి, %ఎ= (ఫ్రాష్ట్ర.చీశీ%.82476 56356) ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో,(%ఖజు×ఴ+దీ /వీజజ% )వద్ద నేరుగా మే 6,2025 న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# కులగణనతో దేశంలో సామాజిక ఐక్యత బలపడుతుంది...


**కులగణనకు కాంగ్రెస్,వామపక్షాలు తొలి నుంచీ వ్యతిరేకం...**
**బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి**



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : భారతదేశ వ్యాప్తంగా జనగణనతో పాటే కుల గణనను చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, బీజేపీ ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అందమల్ల ఆనంద్ గౌడ్ సూచనల మేరకు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందుల సంధ్యారాణి హాజరై మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కులగణనను చేపట్టాలని మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుందని అన్నారు. పారదర్శకతతో దేశవ్యాప్తంగా కులగణన చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనాలకంటే సామాజిక అభివృద్ధికే పెద్దపీట వేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు వారి స్వార్ధ రాజకీయ కారణాలతో కులాల లెక్కలు తీశాయని ఇలాంటి వాటితో సమాజంలో చాలా సందేహాలు ఉంటాయి అన్నారు. కానీ మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండాలన్న లక్ష్యమే ధ్యేయంగా కులగణను చేపట్టడం జరుగుతుందన్నారు.క ులగణనకు కాంగ్రెస్ తొలి నుంచీ వ్యతిరేకం అని బిజెపి ప్రభుత్వం జరిపే జన కులగణనతో దేశం పటిష్ఠంగా మారుతుందని అన్నారు.. ఏ వర్గాన్నీ నొప్పించకుండా 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటాను మేం తీసుకొచ్చామని, అదే విధంగా అందరికీ న్యాయం జరిగేలా కుల గణన ఉంటుంది అన్నారు . కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతో పాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ, కర్ణాటకల్లో కులగణన కాంగ్రెస్ జరిపిన కుల అస్తవ్యస్తంగా ఉందనీ,అది కేవలం వారి రాజకీయంగా స్వార్థం కోసం చేశారన్నారు . స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చేపట్టిన జనాభా లెక్కల్లో కులగణనను చేర్చలేదని 2010లో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కుల గణనపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆ మేరకు లోక్‌సభకు హామీ ఇచ్చారు కానీ, మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి కులగణనకు బదులు సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించారన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కులగణనను వాడుకుంటున్నాయి అని వారు ఆరోపించారు. జనగణన కేంద్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు. జనగణన రాజ్యాంగం బద్దంగా చేస్తోంది అన్నారు. రాజకీయాల వల్ల మన సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండేందుకు కులగణనను జనాభా లెక్కల్లో భాగంగా పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించిందని అన్నారు. ఉత్తుత్తి సర్వేలు జరపడం తమ లక్ష్యం కాదని తెలిపారు. తాము జరిపే జనగణన, కులగణనతో దేశ సామాజిక, ఆర్థిక నిర్మాణం పటిష్ఠం అవుతుందని, దేశం అభివృద్ధి పథంలోకి పయనిస్తుందన్నారు. దేశ, సమాజ ప్రయోజనాలకు, విలువలకు మోదీ ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో ఈ నిర్ణయంతో స్పష్టమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంతు గౌడ్ మరియు ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ, జిల్లా నాయకులు కోమల మహేష్, జక్కుల నరహరి, మచ్చ విశ్వాస్, బిజెపి మండల అధ్యక్షులు కోడూరు రమేష్, గుండు బోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్ కుమార్, బోడకుంట సుభాష్ నాయకులు తోట కుమార స్వామి, పల్లికొండ నర్సింగ్,తడగొండ నరసయ్య,అందె రాజకుమార్ చారి,బుంగ మహేష్, శివరామకృష్ణ,ఇరుగురాల శివకుమార్, కాదాసి శంకర్, మామిడి వీరేశం,దండు పవన్, ప్రవీణ్, పద్మ, అపర్ణ, సుద్దాల సాయి చరణ్, మబ్బు శివ, అయితే పవన్, శివకుమార్,తోకల రాజు,కన్నూరి రజినీకర్,జాతర్ల చంద్రయ్య, గద్దల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా ఆది శంకరాచార్యుల జయంతి ఉత్సవాలు

**- శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు**



మంథని(ఆకాంక్ష న్యూస్) : భారతదేశంలో సనాతన ధర్మాన్ని గురించి ప్రబోధించిన శ్రీ ఆది శంకరాచార్యుల జయంతి ఉత్సవాలు మంథని లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ శీలేశ్వర, సిద్దేశ్వర స్వామి దేవాలయంలోని శ్రీ ఆది శంకరాచార్యుల ఆలయంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ఐదు రోజులుగా స్వామివారికి నిత్య రుద్రాభిషేకం నిర్వహిస్తూ భక్తులు శ్రీ సూక్తం, నమ్మకం చమకం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వేద పండితులు దుద్దిళ్ళ మారుతి శర్మ, ఒజ్జల గణేష్, నల్లగొండ మదన గోపాల్ అలాగే ఆలయ పూజారి దహగం రమేష్, వేద పాఠశాల విద్యార్థులు శ్రీ నందన్, చైతన్య, శ్రీవత్సవ, సుమేధ, ప్రసాద్, అశ్విన్ లతోపాటు నల్లగొండ వెంకటేష్ శర్మ, నల్లగొండ హరికృష్ణ, కొల్లారపు దత్తు శర్మ, యజ్ఞంభట్ల శ్రీపాద్, మహావాది శివ, నచ్చగారి సృజన్, దేవల్ల శైలేష్, గడ్డం గడ్డం రామకృష్ణ, అలాగే సాయంత్రం మంథని పట్టణ పురవీల గుండా భక్తులు శోభాయాత్రలో పాల్గొన్నారు.

**శ్రీ ఆది శంకరాచార్యుల విశిష్టత :**

శంకరులు లేక పోతే ఈ రోజు మనకు సనాతన ధర్మం లేదు. మూడవ యేటనే తండ్రిని కోల్పోయిన శంకరులకు ఐదవ యేట ఉపనయన సంస్కారము జరిగింది. బ్రహ్మచర్య దీక్షలో భాగంగా భిక్షాటనకు వెళ్లిన శంకరులకు ఒక పేద బ్రాహ్మణుని ఇంటి ఇల్లాలు వద్ద ఉసిరికాయ తప్ప ఏమీ దొరకలేదు. ఆమె దుస్థితికి కరిగిన శంకరులు లక్ష్మీదేవిని కనకధారా స్తోత్ర రూపంలో ప్రార్థించగా ఆ తల్లి కరుణించి ఆ ఇంట బంగారు ఉసిరికలు కురిపించి వారి దారిద్ర్యాన్ని పోగొట్టింది. దిన దిన ప్రవర్ధమాన మవుతున్న శంకరులకు మహర్షులు వచ్చి దేశాన్ని ఉద్ధరించాలన్న కర్తవ్యాన్ని గుర్తు చేస్తారు. అప్పుడు తల్లి అనుమతితో సన్యాసం స్వీకరించి శంకరులు భారత దేశ యాత్ర మొదలు పెడుతారు. ఉద్ధృతంగా ప్రవహిస్తున్న నర్మదానదిని తన కమండలములో బంధించిన శంకరులని చూసి ముగ్ధులైన గురువు గారు గోవింద భగవత్పాదులు శంకరులను తన శిష్యునిగా స్వీకరిస్తారు. గోవింద భగవత్పాదులు శంకరులకు వేదవేదాంగాలు ఉపదేశిస్తారు.

ఆత్మ, పరమాత్మ ఒక్కటే అన్న అద్వైత సిద్ధాంతాన్ని కూడా శంకరులకు బోధిస్తారు. ఆ సందేశాన్ని ప్రపంచానికి చాటమని శంకరులను ఆశీర్వదించి పంపిస్తారు. సాక్ష్యాత్తు కైలాస శంకరుడు కాలడి శంకరులుగా ఈ భూమి మీదకు అవతరించారు.

# బలహీనవర్గాల బలం రాహుల్ గాంధీ....

**కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు మహేష్....**

పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) :బలహీన వర్గాల బలం అధినేత రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ అనుబంధ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర ద్వారా దేశం మొత్తం తిరిగిన రాహుల్ గాంధీ దేశంలో ఉన్న బలహీనవర్గాలకు వారెంతో వారికంత వాటా ఉండాలని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఉన్నప్పుడే బలహీనవర్గాలు బాగుపడతాయని ఆలోచన చేశారని తెలిపారు. తెలంగాణలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి కుల గణన చేసి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా కూడా కులగణన చేసినప్పుడే బలహీనవర్గాలు బాగుపడతాయని ఓబీసీ సెల్ పక్షాన అనేక పోరాటాలను నిర్వహించాలని దిశ నిర్దేశం చేసి పార్లమెంటు వేదికగా కేంద్రాన్ని నిలదేశారని గుర్తు చేశారు. కేంద్రం జనగణన తోపాటు కులగణన నిర్ణయం తీసుకోవడంలో రాహుల్ గాంధీ ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. రాష్ట్రంలో కులగణన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు.




ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఓబీసీ సెల్ పెద్దపల్లి మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, ఓబీసీ సెల్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి తిరుపతి, నాయకులు ఊరేటి మహేష్, సిరి శ్రీనివాస్ దరువుల రవి, తదితరులు పాల్గొన్నారు.

# గుట్ట మండలంలో ఇక టాస్కా గ్రామ కమిటీలు

- గౌరాయిపల్లి, సాధువెల్లి గ్రామాల్లో టాస్కా ఫ్లెక్సీల ఆవిష్కరణ
- మంచి నాయకత్వంతోనే వయోజనులకు ప్రయోజనం
- జయ మోహనా చార్య ప్రసంగాన్ని ఆసక్తి గా విన్న ఆయా గ్రామ వృద్ధులు



యాదగిరిగుట్ట(ఆకాంక్ష న్యూస్) : వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను, ప్రయోజనాలను అందించి, వయోజనులు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపేలా చూడాలన్నదే టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ) ఆశయమని యాదగిరిగుట్ట మండల టాస్కా అధ్యక్షుడు ముదుంబై జయమోహనా చార్య అన్నారు. మండలంలోని గౌరాయిపల్లి, సాధువెల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయా గ్రామాల వయోజనులతో కలిసి టాస్కా ఫ్లెక్సీలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయమొహనా చార్య మాట్లాడుతూ త్వరలో టాస్కా గ్రామ కమిటీలను వేస్తామని, సేవే లక్ష్యంగా నిస్వార్థంగా పనిచేసే వారికి కమిటీలో ప్రాధాన్యం ఉంటుందన్నారు.

**గ్రామాల్లో టాస్కా ఆశయాలకు జేజేలు**

టాస్కా నిస్వార్థ సేవల పట్ల గ్రామీణుల్లో ముఖ్యంగా వయో వృద్ధుల్లో అవగాహన ఏర్పడుతోంది. గౌరాయిపల్లి ఫ్లెక్సీ ఆవిష్కరణ లో డోకి చంద్రయ్య, క్షేవల్ల మల్లయ్య, బైర మహాదేవులు, నంగునూరు మల్లేశం, కల్లూరి మల్లారెడ్డి, బి యాదమ్మ తదితర వయోజనుల పాల్గొన్నారు. సాధువెల్లి లో పులుగం దశరథ, సప్పిడి సత్యనారాయణ, బేతి విశ్వనాథం, చీర మల్లారెడ్డి, ములుగు బిక్షపతి, ఈరోళ్ళ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నృసింహుని దేవాలయంలో తిరు నక్షత్ర మహోత్సవం

యాదగిరిగుట్ట(ఆకాంక్ష న్యూస్) :





తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం ఉదయం వైభవముగా శ్రీ జగద్గురు రామానుజాచార్య తిరునక్షత్ర మహోత్సవము వైభవంగా నిర్వహించారు. దేవాలయము లో ప్రబంధ అధ్యాపకులచే సేవాకాలం గావించారు. సాయంత్రం రామానుజాచార్య ఆళ్వార్ సేవతో పురవీధుల్లో ప్రబంధ పారాయణంతో పురప్పాట్టు కనుల విందుగా నిర్వహించారు.

# ఆదర్శ దంపతుల స్ఫూర్తిదాయకమైన నిర్ణయం..!

- మరణానంతరం నేత్ర, అవయవదానంకు అంగీకారం
- కూతురు పుట్టిన రోజున ప్రకటించిన తల్లిదండ్రులు
- దంపతులను అభినందించిన సదాశయ ఫౌండేషన్



గోదావరిఖని(ఆకాంక్ష న్యూస్) :
గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన సింగరేణి కాంట్రాక్టర్ కట్ల లక్ష్మీనారాయణ, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఆయన భార్య కట్ల స్వరూప దంపతులు శుక్రవారం స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. వారి కూతురు శ్రీమేథ పుట్టినరోజు సందర్భంగా దంపతులు ఇద్దరూ తమ మరణానంతరం నేత్రాలు, అవయవాలను దానాలను చేస్తామని అంగీకారాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా వారి నివాసంలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో, గోదావరిఖని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యామ్ సుందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీ హెచ్ లింగమూర్తి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసుకు దంపతులు వారి అంగీకార పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ... దంపతులు తీసుకున్న నిర్ణయం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుంద కొనియాడారు. మరణానంతరం నేత్రాలు , అవయవాలు దానం చేసి పలువురికి పునర్జన్మ కల్పించాలని సంకల్పించడం అభినందనీయమన్నారు. అనంతరం దంపతులకు అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ప్రతినిధులు తాడబోయిన రాములు, సరోజన, మగువ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షురాలు శశికళ, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నాగుల శంకర్, సుందర్, దబ్బటి శంకర్, కుటుంబ సభ్యులు సమ్మక్క, చంద్రశేఖర్, స్రవంతి, సాహితీ, ప్రవీణ్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్స్ ఇన్నొవేషన్‌లో కొత్త దశ”

- షంషాబాద్ సమీపంలో తెలంగాణకు రానున్న రెండో ప్రత్యేక ప్లాస్టిక్స్ పార్క్
- టీజీఐఐసీ వైస్ చైర్మన్ %డ% ఎండి, డా. ఈ. విష్ణు వర్ధన్ రెడ్డి
- అనే థీమ్‌తో తాప్మా పాలిమర్స్ పై ఒక రోజు కాన్ఫరెన్స్



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్లాస్టిక్స్ పరిశ్రమకు ప్రాతినిధ్యం వహించే ప్రముఖ వాణిజ్య సంఘం టెలంగాణ అండ్ ఆంధ్రా ప్లాస్టిక్స్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (తాప్మా) శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హెూటల్‌లో తన ప్రముఖ కార్యక్రమం పాలిమర్స్ కాన్ఫరెన్స్ 2025 4వ ఎడిషన్‌ను నిర్వహించింది.”స్మార్ట్, సస్టైనబుల్, స్పెషలైజ్డ్: ప్లాస్టిక్స్ ఇన్నొవేషన్‌లో కొత్త దశ” అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కాన్ఫరెన్స్‌లో దేశవ్యాప్తంగా 250 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాస్మోస్ ఫిలిమ్స్ లిమిటెడ్, కోఫ్లీ ప్రింటింగ్, డిఐసి ఇండియా లిమిటెడ్, విండ్మోలర్ %డ% హెూల్షెర్ తదితర ప్రముఖ సంస్థలు పాల్గొన్నాయి. డా. ఈ. విష్ణు వర్ధన్ రెడ్డి, తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (%ు+××జ%) వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ అతిథిగా ఈ కాన్ఫరెన్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్లాస్టిక్స్ రంగంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న బలమైన నిబద్ధతను హైలైట్ చేస్తూ, తెలంగాణ దక్షిణ భారతదేశంలో అతిపెద్ద పాలిమర్స్ హబ్‌గా నిలిచిందని పేర్కొన్నారు. షంషాబాద్ ఎయిర్‌పోర్ట్ దక్షిణ భాగంలో రెండో ప్రత్యేక ప్లాస్టిక్స్ పార్క్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. “మేము స్థలాన్ని ఖరారు చేసే ప్రక్రియలో ఉన్నాం. డిమాండ్ పెరుగుతున్న దృష్ట్యా ఈ విస్తరణను పరిశ్రమతో చర్చించి చేపడుతున్నాం” అని తెలిపారు. అలాగే, ప్రతి జిల్లాలో ‘మహిళాశక్తి ఇండస్ట్రియల్ హబ్స్’ ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం ఇవ్వడంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కూడా ఆయన వివరించారు. తెలంగాణను సర్క్యులర్ ఎకానమీ (పునర్వినియోగ ఆర్థికవ్యవస్థ) కేంద్రంగా అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఆల్ ఇండియా ప్లాస్టిక్స్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (%ూ౹ూహీూ%) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మిస్టర్ అనిల్ రెడ్డి వెన్నం భూమి ధరల పెరుగుదలపై ఆందోళనకు స్పందనగా, డా. రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ పార్కుల్లో భూమి ధరలను 50% ఆక్యుపెన్సీ వరకు ఫ్రీజ్ చేస్తామని హామీ ఇచ్చారు. సూక్ష్మ, మధ్య, చిన్న తరహా కంపెనీలకు మద్దతుగా ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ షెడ్లు మరియు ప్లగ్-అండ్-ప్లే ఫెసిలిటీలను సబ్సిడీ ధరల లో అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. ఇలాంటి మూడు యూనిట్లు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. అదనంగా, తెలంగాణలో మొట్టమొదటి డ్రై పోర్ట్‌ను మానోహరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఇది పీపీపీ(పబ్లిక్, ప్రయివేట్ అనుబంధం తో) మోడల్‌లో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ హబ్‌గా అభివృద్ధి చేయబడుతుంది. ఇంకా రెండు డ్రై పోర్ట్స్ ప్రణాళికలో ఉన్నాయని తెలిపారు. అనిల్ రెడ్డి వెన్నం మాట్లాడుతూ, పాలిమర్స్ పరిశ్రమ జిడిపి వృద్ధిని ప్రతిబింబించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అది స్థిరమైన వృద్ధిని సాధించలేకపోతుందని అన్నారు. “2024%-%25లో పాలిమర్ వినియోగం 20.4 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉంది, ఇది గత సంవత్సరం కంటే కేవలం 4% పెరుగుదల మాత్రమే. ధరలు కోవిడ్‌కు ముందు కంటే తక్కువగా ఉన్నాయి మరియు దేశీయ ముడి పదార్థాల తయారీదారులు స్థానిక పరిశ్రమకు సరైన మద్దతు ఇవ్వడం లేదు” అని చెప్పారు. అలాగే, ప్రభుత్వాన్ని కోరుతూ, ప్రత్యేక ప్లాస్టిక్స్ రీసైక్లింగ్ పార్క్ స్థాపనతో పాటు 500 ఎకరాలు %ూ౹ూహీూ% అభివృద్ధికి కేటాయించాలని కోరారు. %ూ౹ూహీూ% అధ్యక్షుడు నరేంద్ర బాల్ద్వా స్వాగత ప్రసంగంలో మాట్లాడుతూ, స్థిరత్వం, పునర్వినియోగం, ఆధునిక పదార్థాలపై దృష్టి పెట్టిన ఇన్నొవేషన్ ఇప్పుడు పరిశ్రమలో కీలకం అని తెలిపారు. తెలంగాణ పారిశ్రామిక అనుకూల విధానాలను కలిగివుందని అన్నారుకాన్ఫరెన్స్ చైర్మన్ మిస్టర్ శివ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, పర్యావరణం మరియు స్థిరత్వం పరిశ్రమ మార్పుల్లో కీలక పదాలు అని అన్నారు. “తెలంగాణ అటవీ విస్తీర్ణం 24%, ఇది దేశ సగటు 21.71% కంటే ఎక్కువ ౹ ఇది పర్యావరణ పరంగా గొప్ప లాభం” అని అన్నారు. కాన్ఫరెన్స్‌లో మూడు టెక్నికల్ సెషన్లు మరియు ప్యానెల్ చర్చలు నిర్వహించబడ్డాయి. ఇవి పరిశ్రమ ఎదుర్కొంటున్న ప్రధాన అంశాలపై చర్చించాయి. ఇతర ముఖ్య ప్రతినిధులలో ప్రేమ్ కంకారియా (అడ్వైజర్), %ూ౭ూ% చక్రవర్తి (ప్యానెల్ చైర్), కమ్లేష్ గుప్తా (సెక్రటరీ, టాప్మా) మరియు రాహుల్ అగర్వాల్ (కాన్ఫరెన్స్ కో-చైర్మన్) పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్కానింగ్ సెంటర్ నడిపిస్తున్న మమత హాస్పిటల్ ను సీజ్ చేయాలి...

**ఆస్పత్రి నిర్వాహకులను అరెస్టు చేయాలి... - ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్....**



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :
కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ, నిబంధన మేరకే పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ వైద్య శాఖ అధికారి అన్న ప్రసన్న గోదావరిఖని పట్టణంలోని మమత హాస్పిటల్ ను తనిఖీ చేశారని, దాన్ని కొంత మంది రాజకీయ నాయకులు రాద్ధాంతం చేయడం సరికాదని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు హితవు పలికారు.

శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ లో డిఎంహెచ్ఓ అన్న ప్రసన్నని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు కలిశారు. పెద్దపల్లి జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులను జిల్లా అధికారిగా తనిఖీ చేస్తే తప్పు ఏందని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి మాజీ సర్పంచ్, మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకే జిల్లా వ్యాప్తంగా వైద్యశాఖ అధికారి అన్న ప్రసన్న తనిఖీ చేస్తుందని అందులో భాగంగానే గోదావరిఖని పట్టణంలోని మమత హాస్పిటల్,ను తనిఖీ చేశారని అన్నారు. ఆసుపత్రిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణకు సంబంధించిన స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేసి ఎలాంటి అనుమతి లేకుండా నడిపిస్తుంటే ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా లింగ నిర్ధారణ స్కానింగ్ మిషన్ ను నడిపిస్తున్న ఆసుపత్రి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, కొంతమంది రాజకీయ నాయకులు వారికి మద్దతు తెలపడం బాధాకరమన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారికి రాజకీయ నాయకులు మద్దత అంటూ ప్రశ్నించారు. తన విధి నిర్వహణలో భాగంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య శాఖ అధికారికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు, తప్పుడు మార్గంలో ఆసుపత్రిని నిర్వహిస్తున్న నిర్వాహకులకు మద్దతు తెలుపుతున్న రాజకీయ నాయకులు మరోసారి ఆలోచన చేయాలన్నారు, అక్రమంగా డిఎంహెచ్ఓ పై పెట్టిన కేసును తక్షణమే ఉపసంహరించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్షకు విజ్ఞప్తి చేశారు. మాజీ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ ని, మాజీ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామిని మమత ఆసుపత్రి నిర్వాహకులు పావులుగా వాడుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 2023 నుండి, లింగ నిర్ధారణ మిషన్ వినియోగిస్తున్న ఆసుపత్రిని తక్షణమే సీజ్ చేసి, నిర్వాహకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ని కూడా కలవడం కలిశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ,దామోదర్ రాజనర్సింహ, జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని కూడా కలవనున్నట్లు వారు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా వైద్య శాఖ అధికారిని కలిసిన వారిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బిజినెస్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మదు, జిల్లా కో కన్వీనర్ సంకనపల్లి లక్ష్మయ్య, బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కట్టుకూరి సందీప్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి మండల అధ్యక్షులు,బోసెల్లి నారాయణ, కన్నూరి బాపు,కాటుకూరి సంతోష్,కనుకుంట్ల రమేష్ తదితరులు ఉన్నారు.

ఆకాంక్ష

శనివారం 03
మే 2025

# ఉగ్రవాదులకు ఊతమిస్తున్నది నిజమే

## రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ వ్యాఖ్యలకు భుట్టో సమర్థన



ఇస్లామాబాద్,మే2 పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషించింది నిజమేనంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద గ్రూపులకు మద్దతు ఇవ్వడం, నిధులు సమకూర్చడంలో పాకిస్తాన్ ప్రమేయం ఉందంటూ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై స్పందించిన భుట్టో ఈమేరకు సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ చరిత్ర తీవ్రవాదంతో ముడిపడి ఉందన్నది నిజమేనని అన్నారు. దాని ఫలితంగా దేశం నష్టపోయిందని.. ఆ తర్వాత పలు సంస్కరణలు చేపట్టామని భుట్టో అన్నారు.

పాకిస్తాన్ కు ఉగ్రవాదంతో సంబంధాలు ఉన్నాయన్నది రహస్యంగా భావించట్లేదని.. ఉగ్రదానికి మద్దతు ఇవ్వడం ద్వారా పాకిస్తాన్ తీవ్రంగా నష్టపోయిందని అన్నారు భుట్టో. ఉగ్రవాదం తాలూకు ప్రభావాన్ని ఇప్పటికీ అనుభవిస్తున్నామని అన్నారు. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకున్నామని.. ఫలితంగా సంస్కరణలు చేపట్టామని అన్నారు. ప్రస్తుతం పాకిస్తాన్ శాంతి కోరుకుంటు–ందని.. భారత్ రెచ్చగొడితే యుద్ధానికి సిద్ధమేనని అన్నారు భుట్టో. పాకిస్తాన్ శాంతియుత దేశమని, ఇస్లాం శాంతియుత మతమని అన్నారు భుట్టో... తాము యుద్ధం కోరుకోవడం లేదని.. కానీ ఎవరైనా సింధుపై దాడి చేస్తే, వారు యుద్ధానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. మేము యుద్ధ ఢంకా మోగించము కానీ.. రెచ్చగొడితె మాత్రం పాకిస్తాన్ గర్జన భయంకరంగా ఉంటుందని అన్నారు.

# బెట్టింగ్ యాప్‌ల మోజులో పడి ఆత్మహత్య

## అప్పులు తీర్చే స్థోమత లేక బలవన్మరణం




విశాఖపట్టణం,మే2:బెట్టింగ్ యాప్‌లు ప్రాణాలు తీస్తూనే ఉన్నాయి.. బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పెట్టి సంపాదిస్తామన్న ఆశతో వాటి మోజులో పడి.. ఉన్న డబ్బునంతా పోగొట్టు–కోవడమే కాదు.. అప్పులు చేసి మరి బెట్టింగ్‌లు పెట్టి.. చివరకు లక్షల్లో అప్పులు కావడం.. తీర్చే స్తోమత కూడా లేకుపోవడంతో.. ప్రాణాలు తీసుకుంటున్నారు ఎంతో మంది యువకులు.. తాజాగా, బెట్టింగ్ యాప్ లకు విశాఖపట్నంలో మరో యువకుడు బలి అయ్యాడు..ద్వారక పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. స్థానికంగా లాడ్జిలో పనిచేస్తున్న పవన్ అనే యువకుడు.. బెట్టింగ్ కి బానిసగా మారిపోయాడు.. బెట్టింగ్‌తో డబ్బులు సంపాదించవచ్చు అనే ఆశతో.. ఉన్న డబ్బులు పెట్టడమే కాదు.. తన దగ్గర సొమ్ము అంతా అయిపోయిన తర్వాత.. అనేక చోట్ల అప్పులు చేసి మరీ బెట్టింగ్ వేశాడు.. అప్పులు ఇచ్చినవారి నుంచి ఒత్తిళ్లు ఓవైపు.. బెట్టింగ్‌లో డబ్బులు అన్నీ పోవడం మరోవైపు.. తీవ్రమనస్తాపానికి గురైన పవన్.. చివరకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకి పాల్పడ్డాడు.. కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు.. అయితే, బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టు–కుని అప్పులు పాలైన యువకుడు.. మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నట్టు–గా పోలీసులు చెబుతున్నారు.. బెట్టింగ్ యాప్స్ జోలికి పోవద్దు.. మీ జీవితాన్ని, కుటు–ంబాన్ని నాశనం చేసుకోవద్దు.. ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు అని పోలీసులు సూచిస్తున్నారు.

# దోస్త్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్,మే2 తెలంగాణలోని డిగ్రీ కళాశాలల్లో చేరాలనుకునే విద్యార్థులకు దోస్త్ నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కృష్ణ రెడ్డి , కళాశాల విద్యా శాఖ కమిషనర్ శ్రీ దేవసేన సంయుక్తంగా డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్స్ దోస్త్ 2025–26 నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. దీంతో రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు మార్గం సుగమం కానుంది. ఈ సందర్భంగా చైర్మన్ బాల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి మూడు విడతల్లో అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. మొదటి దశ అడ్మిషన్ల కోసం ఈ నెల 3వ తేదీ నుండి 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. ఆ తర్వాత, ఈ నెల 10వ తేదీ నుండి 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు తమకు నచ్చిన కళాశాలలు, కోర్సులను ఈ సమయంలో ఎంచుకోవచ్చు. మొదటి దశ సీట్ల కేటాయింపు మే 29న జరుగుతుంది. ఇక, మొదటి సెమిస్టర్ తరగతులు జూన్ 30వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 1057 డిగ్రీ కళాశాలలు ఉండగా, వీటిలో 987 కళాశాలలు దోస్త్ పరిధిలోకి వస్తాయి. మిగిలిన 70 కళాశాలలు ఈ పక్రియలో పాల్గొనవు. ఈసారి ప్రవేశాల పక్రియలో బకెట్ సిస్టమ్ ఉంటు–ందని చైర్మన్ తెలిపారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయబడతాయి. రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో మొత్తం 4,67,456 సీట్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

# కాంగ్రెస్ అగ్రనేతలకు కోర్టు శ్రీముఖం

## సోనియా రాహుల్‌లకు ఢిల్లీ కోర్టు నోటీసులు- నేషనల్ హెరాల్డ్ కేసులో నోటీసులు జారీ



న్యూఢిల్లీ,మే2 నేషనల్ హెరాల్డ్ కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈడీ దాఖలు చేసిన కేసులో వీరిద్దరికీ కోర్టు నోటీసులు పంపింది. ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీటుకు సమాధానం ఇవ్వాలని వారిద్దరికి కోర్టు జారీ చేసిన నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసు తదుపరి విచారణ మే 7వ తేదీకి వాయిదా వేసింది. అయితే ఈడీ ఇటీవల దాఖలు చేసిన ఛార్జిషీట్ విచారణ సమయంలో ప్రతివాదుల వాదనలు వింటామని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే స్పష్టం చేశారు.కొత్త చట్ట నిబంధనల ప్రకారం నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. ఈ నేపథ్యంలో విచారణకు హాజరయ్యేలా వారికి నోటీ–సులు ఇవ్వాలని ఈడీ ఇటీవల ఢిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. బిజెపి నేత సుబ్రమణ్య స్వామి జూన్ 2014లో దాఖలు చేసిన ప్రైవేట్ క్రిమినల్ ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు స్వీకరించింది. ఆ తర్వాత ఈ కేసులో 2021లో ఈడీ దర్యాప్తు అధికారికంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఛార్జిషీట్‌పై న్యాయబద్ధమైన విచారణ జరిగే సమయంలో ఎప్పుడైనా అవతలి పక్షంవారు తమ వాదనలు వినిపించే హక్కు ఉంటుందని ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగ్నే అన్నారు. దీనిపై తదుపరి విచారణను మే8కి వాయిదా వేస్తున్నట్లు–పేర్కొన్నారు. మనీలాండరింగ్ కేసులో నిందితులనువిచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. కాబట్టి విచారణకు హాజరయ్యేలా వారికి నోటీసులు ఇవ్వాలని ఈడీ ఇటీవల ఢిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. నేషనల్ హెరాల్డ్' మనీలాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ (ఊ÷ఎస–ıపıష ఉసı–షసశషı).. అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ(÷ఎశ ఏశఠ), రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఇటీవల ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది.

# ప్రజలను పీడిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులు చేస్తున్న దోపిడీపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి...

## - రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి –రేవంత్ రెడ్డికి CPI ML మాస్ లైన్ ప్రజా పంథా విజ్ఞప్తి

గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :
గోదావరిఖనిలో మెడికల్ మాఫియా రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతుందని కోల్ బెల్ట్ ప్రాంతంలో ప్రధానంగా సింగరేణి గని కార్మికుల శ్రమను దోచుకోవడమే ప్రధాన ధ్యేయంగా ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు పనిచేస్తున్నాయని %జూ× మీా% మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ విమర్శించారు. గోదావరిఖనిలో ఉండే ఏ ఒక్క ఆసుపత్రి కూడా ప్రజాసేవ లక్ష్యంగా పనిచేయడం లేదనేది పచ్చి వాస్తవం అని అనేక సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని వైద్యం వికటించి చనిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయని అన్నారు. స్లిప్పర్లతో గోదావరిఖనికి వచ్చిన డాక్టర్లు నేడు ప్రజల సొమ్మును దోచుకుని కోట్లకు రూపాయల ఆస్తులు సంపాదించుకునే స్థాయికి చేరుకున్నారని ఆరోపించారు. రాజకీయ పైరవీలతో కొంతమంది డాక్టర్లు అయితే రాజకీయ అవతారమెత్తి ఒక అడుగు ముందుకేసి కొనసాగుతున్నారన్నారు. రాజకీ య అవతారమెత్తిన ఒక ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ అనుమతులు ఒకచోట ఆసుపత్రి నిర్వహణ మరో చోట కొనసాగిస్తూ ప్రభుత్వాన్ని సైతం తప్పుదారి పట్టిస్తున్నారని తెలిపారు. ఒక్క ఆస్పత్రిలో కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పార్కింగ్ గాని ఫైర్ సేఫ్టీ గాని కనీస సౌకర్యాలు లేకుండా నిర్వహిస్తున్న దాఖలాలు ఉన్నాయన్నారు. ఎప్పుడో తనిఖీకి వచ్చిన అధికారులను నయానో భయానో బెదిరించడం వారిని తనిఖీలకు రాకుండా చూడడం వీరి పరిపాటుగా మారిందని ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ వైద్యాన్ని ప్రోత్సహించి బలోపేతం చేయాలని కోరారు.



రేవంత్ రెడ్డి ప్రభుత్వం గోదావరిఖనిలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలపై వారి అక్రమ సంపాదనలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### డీఎంహెచ్ఐపై దాడిని ఖండిస్తున్నాం..

డీఎంహెచ్ ఓ అన్న ప్రసన్నపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పలువురు వైద్యులు, పలు రాజకీయ నాయకులు పేర్కొన్నారు. దళిత వైద్యాధికారిని చంపుతామని బెదిరించడం హేయనీయమైన చర్య అని గోదావరిఖని లక్ష్మీ నగర్ స్వతంత్ర చౌక్ లోని శ్రీమమత హాస్పిటల్ లో అనుమతి లేకుండా లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ మిషన్ ప్రభుత్వని బంధనలకు వ్యతిరేకంగా నడిపిస్తున్నారని కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేయడానికి వచ్చిన జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్నను హాస్పిటల్ యాజమాన్యం స్కానింగ్ సెంటర్ కు తాళం వేసి ఎవరి అనుమతి తీసుకొని వచ్చి తనిఖీ చేస్తున్నావ్ అంటూ బెదిరిస్తూ సీజ్ చేయకుండా తాళం వేసి నానా హంగామా సృష్టించారన్నారు. ఒక దశలో ఆమెను భయభ్రాంతులకు గురి చేశారని వారన్నారు. స్కానింగ్ సెంటర్ తాళం పగల గొట్టి చట్ట వ్యతిరేకంగా లింగ నిర్ధారణ చేస్తున్న హాస్పటల్ చీకటి బాగోతాన్ని బయట పెట్టి స్కానింగ్ సెంటర్ సీజ్ చేసి పంచనామా నివేదికను ప్రభుత్వానికి పంపిస్తున్న తరుణంలో ఐఎంఏ కు చెందిన డాక్టర్. మరో ముగ్గురు వైద్యులు చించి వేసి, మమత హాస్పిటల్ యాజమాన్యంతో కలిసి డీఎంహెచ్ఓపై దాడికి పాల్పడ్డారన్నారు.

ఆమెను దుర్భాషలాడుతూ పంచనామ రిపోర్టును చించివేసి చంపుతామని బెదిరించడం దుర్మార్గమైన చర్య అని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని లేనిప క్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. డిఎంహెచ్ఓ అన్న ప్రసన్న పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# రామానాయుడు స్టూడియోస్‌కు చుక్కెదురు

ప్రభుత్వ నిర్ణయంపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం

న్యూఢిల్లీ,మే2:సుప్రీం కోర్టులో సురేష్ ప్రొడక్షన్స్‌కి చుక్కెదురైంది. రామానాయుడు స్టూడియో భూముల వ్యవహారంలో సురేష్ ప్రొడక్షన్స్‌కు ఊరట దక్కలేదు. ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ విశాఖపట్నంలో రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. విశాఖలో ఫిల్మ్ సిటీ కోసం కేటాయించిన భూములను ఇతర అవసరాలకు కూడా వాడుకోవచ్చని అప్పట్లో జగన్ ప్రభుత్వం సురేష్ ప్రొడక్షన్స్‌కు అనుమతి ఇచ్చింది. రామానాయుడు స్టూడియో కోసం కేటాయించిన భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతుందని, అందుకే సురేష్ ప్రొడక్షన్స్‌కు కేటాయించిన భూములను రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేస్తూ షోకాజ్ నోటీసు ఇచ్చింది. ప్రభుత్వ షోకాజ్ నోటీసును సుప్రీంకోర్టులో సురేష్ ప్రొడక్షన్స్ సవాల్ చేసింది. విచారణ జరిపిన జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకా ధర్మాసనం జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. మధ్యంతర ఉపశమనం అడుగుతున్నారని, అది కుదరదని సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. అవసరం అనుకుంటే.. ప్రభుత్వ షోకాజ్ నోటీసుపై సంబంధిత కోర్టును ఆశ్రయించాలని జస్టిస్ జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకా పిటిషనర్‌కు సూచించారు. పిటిషన్ ఉపసంహరించుకుంటామని సురేష్ ప్రొడక్షన్స్ కోరగా, ధర్మాసనం అనుమతించింది.

# సంపాదకీయం

## అమరావతి అద్భుత నగరం కావాలి !

అమరావతి సాకారం కాబోతున్నది. ప్రధాని మోడీ పునర్నిర్మాణ పనుల్లో పాల్గొనడం...ఏడాది కాలంగా చంద్రాబు అమరావతి పునర్నిర్మాణానికి అహర్నిశలు కష్టపడడంతో ఆంధ్రప్రదేశ్ కీలక మైలురాయిని చేరుకుంది. నిజానికి జగన్ తన ఐదేళ్ల పదవీకాలంలో అమరావతిని నిర్మించివుంటే చరిత్ర గుర్తించేది. ఇప్పుడు అమరావతి చరిత్రలో జగన్ చోటులేకుండా చేసుకున్నారు. అంతేగాకుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్లూ కాలం వెళ్లదీసారు. చంద్రబాబు విజన్‌కు జగన్ ఆలోచనకు ఎంతో వ్యత్యాసం ఉంది. చంద్రబాబును కాదనుకుని ఒక్క ఛాన్స్ అని అభ్యర్థించిన జగన్‌కు పట్టం కట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఓ పదేళ్లు వెనక్కి పోవడమే గాకుండా అప్పులకుప్పగా మారింది. అప్పులు చేసిన జగన్ ఆంధ్రప్రదేశ్‌ను అంధకారంలో ముంచారు. యువకుడైన జగన్‌కు నిజంగానే మంచి ఆలోచనలు ఉండివుంటే ఎపి భవిష్యత్ మరోలా ఉండేది. విజన్ ఉండాలి. పట్టుదల ఉండాలి. ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా పనులు చేయగలగాలి. బటన్ నొక్కి అప్పులు చేసిన జగన్ విజన్ లేని నేతగానే నిలిచిపోతాడు. ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు సమిష్టి ప్రయోజనాలు కూడా ఆశిస్తారు. విద్య,వైద్యం, నీరు,రోడ్లు వంటి సౌకర్యాలపై ప్రభుత్వాలు ఎప్పుడూ ప్రయత్నాలు సాగుతుండాలి. అందుకే ఇవేవీ లేకపోవడం వల్లనే జగన్ ఐదేళ్ల పాలనలో అనేక అనర్థాలు జరిగాయి. ప్రజలపై అప్పుల భారం పడింది. అందుకే మళ్లీ అమరావతిని రాజధానిగా పునర్నిర్మిస్తామని తెలుగుదేశం కూటమి హామీ ఇచ్చింది. అధికారంలోకి రావడంతో అది సాకారం కాబోతున్నది. గత పదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా పోయింది.

అమరావతిని దెబ్బతీసిన జగన్ చరిత్రలో నిలిచిపోతారు. రాజధాని లేకుండా చేశారు. జగన్ ఐదేళ్ల పాలనా కాలంలో ఎపి రాజధాని ఏది అని అడిగితే చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. మూడు రాజధానులా అంటే అదీ లేదు. తలలేని మొండెంలా ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్లుగా కొనసాగింది. జగన్ అధికారంలోకి వస్తే ఇలాంటి దుర్గతి వస్తుందని ఎవరుకూడా ఊహించి ఉండలేదు. అభివృద్ధి వికేంద్రీకణ వేరు..రాజధాని వేరు అన్న స్పృహలో లేకుండా జగన్ పాలన సాగించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన పలువురు రైతులు, మహిళలు కోర్టులు చుట్టూ తిరగడంతోనే సరిపోయింది. కేసులతో వారిని కోర్టులకే పరిమితం చేస్తే ఇక ఉద్యమంలో కనిపించరన్న ఎత్తుగడతో జగన్ ఎపిని అందకారంలోకి నెట్టారు.రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా కేసులకు కొదవ లేకుండా పోయింది. జగన్ తన ఐదేళ్ల పాలనాకాలంలో కనీసం రైతులతో మాట్లాడ కుండా, వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా తీసుకున్న నిర్ణయం కారణంగా ఎపి తీవ్రంగా నష్టపోయింది. మొత్తంగా అస్తవ్యస్థ పాలన సాగించారు. హైదరాబాద్ హైటెక్ సిటీ నిర్మాణ సమయంలో చంద్రబాబు నిర్ణయంతో ఇప్పుడు హైదరాబాద్ ఎలా అభివృద్దిలో పెనవేసుకు పోయిందో కళ్లకు కనిపిస్తోంది. రేపటి అమరావతిలోనూ ఇదే కనిపిస్తుంది.

విభజనకు గురైన 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనివార్యంగా ఇప్పుడు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతోంది. ఓ ఐదేళ్ల తరవాత అమరావతితో రూపురేఖలు మారు తాయి. భారత్‌లో ఓ అద్భుత నగరం ఆవిష్కృతం అవుతుందనడంలో సందేహం అవసరం లేదు. ఉమ్మడి ఎపిలో హైదరాబాద్ అనేది తెలుగు వారికి ఒక విద్యా, వ్యాపార, నివాస, ఉపాధి వనరుగా మారిపోయింది. విశాఖపట్నం, విజయవాడ ఆ స్థాయి నగరాలు కావు కనుకనే చంద్రబాబు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతున్నారు. చంద్రబాబును తిట్టి పోసుకుంటున్న వారే రేపు స్తుతిస్తారు. విశాలమైన సముద్ర తీరంతో పాటు, పలు విమానాశ్రయాలు, ఓడరేవులు ఉన్న ఎపి ఇక అమరావతితో మరింతగా అలరారడం ఖాయం. హైదరాబాద్ లాంటి విస్తృత అవకాశాలు గల ఒక నగరం ఆంధ్రకు లేని లోటును అమరావతి తీర్చనుందనడంలో సందేహం లేదు. అంతేకాదు అంతర్జాతీయనగరంగా హైదరాబాద్÷–కు పోటీగా విస్తరిస్తుందనడంలోనూ సందేహం అవసరం లేదు. నిజానికి జగన్ అధికారంలోకి రాకుండా ఉండివుంటే ఈపాటికి అమరావతి సాక్షాత్కరించేది.

అమరావతి అంటే... లక్షలాదిగా నివసించే ప్రజలు, ప్రపంచస్థాయి పెద్ద పెద్ద వ్యాపార, వాణిజ్య భవనాలు, పబ్లిక్ పార్క్‌లు, వినోద కేంద్రాలు, ఐకానిక్ నిర్మాణాలు, సువిశాలమైన రహదారులు, నైట్ లైఫ్ వినోద కార్యకలాపాలు అందించే సఫారీ టూర్ల వెసులుబాట్లు, టూరిస్ట్ ఆకర్షణలు. ఇవేగాక అంతర్గత రవాణా సదుపాయాలువంటివన్నీ అందుబాటులోకి వస్తాయి. అనేక సదుపాయాల సముదాయంగా అమరావతి పేరిట ఒక మహానగరం నిర్మించాలన్న చంద్రబాబు నాయుడు సంకల్పం అభినందనీయం. ప్రపంచంలో అనేక నగరాలను తిరిగి, అధ్యయనం చేసిన అనుభం చంద్రబాబుది. ఆయన తన రాజకీయ జీవితం కన్నా తన పేరు చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించే వ్యక్తి. చంద్రబాబు దార్శనికుడు కావడం వల్ల ప్రపంచ స్థాయి నగరంగా 'అమరావతి'కి బలమైన పునాదులు వేస్తున్నారు.

తన దార్శనికతతోనే అమరావతిని ఓ అద్భుత వాణిజ్య నగరంగా తీర్చిదిద్దే పనిలో ప్రధానిని ఆహ్వానించి పునాది వేయించడం ,పునరావిష్కృతం చేయడం చరిత్రలో నిలిచే మహోజ్వల ఘట్టం. ఇది పూర్తిగా సాకారం కావడానికి కనీసం ఓ దశాబ్ద కాలం పట్టవచ్చు. అప్పటి వరకు చంద్రబాబును ప్రలజు ఆదరిస్తే ఎపిని అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నం చేస్తారు. చంద్రబాబు నాయుడు దార్శనికతకు సజీవ సాక్ష్యంగా చరిత్రలో అమరావతి నగరం నిలిచిపోదతుంది. కృష్ణా పరివాహక ప్రాంతంకావడం నీటికొరత లేకుండా అమరావతి అలరారుతందనడంలో సందేహం లేదు. అమరావతి భారతదేశంలో అద్భుత నగరంగా నిలిచిపోతే తెలుగువారందరికీ గర్వకారణమే.

# సామాజిక సంస్కర్త భగవద్ రామానుజులు

### రామానుజుల జయంతి సందర్భంగా



తిరుమల,మే4 భగవద్ రామానుజాచార్యులు వెయ్యేళ్ల క్రితమే సమానత్వాన్ని బోధించి గొప్ప సంఘసంస్కర్తగా నిలిచారు. అప్పటికాలమాన పరిస్థితులకు అనుగుణంగా వైష్ణవ ఆలయాల్లో పూజా విధా నాలను ఏకీకృతం చేసిన ఘనత రామానుజులవారికే దక్కింది. భారతీయ సనాతన ధర్మంలో అద్వైతాన్ని శ్రీ ఆదిశంకరాచార్యులు, ద్వైతాన్ని శ్రీ మధ్వాచార్యులు, విశిష్టాద్వైతాన్ని శ్రీ రామానుజా చార్యులు బోధించి ఆధ్యాత్మిక బీజాలను నాటారు. భగవద్ రామానుజాచార్యులు సాక్షాత్తు ఆదిశేషుని అంశంగా భావిస్తారు. రామానుజా చార్యులు శాస్త్రాన్ని, సంప్రదాయాన్ని పటిష్టంగా అమలుచేసి ఆలయాలను అభివృద్ధి చేశారు. తిరుమల శ్రీవారి ఆలయమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రత్యేకించి దళితులకు చాపకూడు అమలుచేసి వారిని అంటరానితనం నుంచి దూరం చేశారు. వారికి కూడా నారాయణ మంత్రోపదేశం చేశారు. శ్రీభాష్యకారుడై, విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని స్థిరముగ నిలిపిన ధీశాలి రామానుజులవారు. కలియుగంలో వేంకటేశుడే గతి అని చాటిన గురువు ఆయన. కొండను ఆదిశేషుడని భావించి మోకాలుతోటే కొండనెక్కిన భక్తి పరుడు. కేవలం మనకే కాక శంఖ చక్రా క్రియాది కార్యాలను స్వామికి చేసి ఆచార్యుడంటే ఇతనే అని అనిపించుకున్న వారు ఆయన. స్వామికి ఊర్ధ్వపుండ్రమును ధరింపజేసి లోకానికి ఆయన శోభను ప్రకాశింప జేసాడు. వేంకటేశ్వరుడిని లోకానికి ప్రకటింపజేసి అక్కడ ఆలయ నిర్వహణను భగవత్ రామానుజులవారు చక్కపరిచారు. కొండపై పూలు స్వామికి తప్ప ఇతరులకు అర్హతలేదు అని నియమం ఏర్పాటు చేసారు. నీలకంఠుడిచే పూజింపబడ్డ నారసింహ మూర్తికి ఆరాధనాలోపం జరగకూడదని శ్రీనివాసుని ధివ్య విమానమునకు అభిముఖంగా నారసింహ మూర్తిని ప్రతిష్ఠించారు. దేవాలయం చుట్టు తిన్నని మాడ వీధులను నిర్మించి ఉత్సవములను కొండపై జరిగేట్టు చేసారు. అక్కడ నిత్యారాధనకు అర్చకులని ఏర్పాటు చేసారు. కొండపై మృతకళేబరములకు దహన సంస్కారం జరపరాదు అని నియమం ఏర్పరిచారు. మాడ వీధుల యందు పాదరక్షలు ధరింపరా దని నియమం ఏర్పరిచారు. రామానుజు లవారు తిరుమల నంబి వద్ద రోజు రామాయణం నేర్చుచుండగా కొండ క్రింద లక్ష్మణహను మత్సుగ్రీవాంగద సహితముగా శీరామచంద్ర మూర్తి విగ్రహముగా స్వామి దర్శనమిచ్చాడు. ఆమూర్తికి సీతను జతచేసి ఆరాధన, కళ్యాణము నిత్యంగా జరిగేట్టు నియమం ఏర్పరిచారు. వరాహమూర్తికి ఉత్సవ మూర్తిని ఏర్పరిచి విశేషోత్సవములు జరిగేట్టు నియమం ఏర్పరిచారు. శ్రీనివాసుడికి ఇష్టమైన దివ్య ప్రబంధ గానములని తోమాల సేవగా ఏర్పరిచారు. ఆలయానికి ఎదుట జీయరుకు నివాసం ఏర్పరిచి తానారాధించిన శీరామచంద్ర మూర్తి విగ్రహముగా స్వామి దర్శనమిచ్చాడు. ఆమూర్తికి సీతను జతచేసి ఆరాధన, కళ్యాణము నిత్యంగా జరిగేట్టు నియమం ఏర్పరిచారు. వరాహ మూర్తికి ఉత్సవ మూర్తిని ఏర్పరిచి విశేషోత్సవములు జరిగేట్టు నియమం ఏర్పరిచారు. శ్రీనివాసుడికి ఇష్టమైన దివ్యప్రబంధ గానములని తోమాల సేవగా ఏర్పరిచారు. తిరుమలలో ఆచార విశేష వ్యవస్థల ధర్మ పరిరక్షణకు తగు వ్యక్తులను ధర్మరక్షకులుగా నియ మించారు. సర్వలోక హితకరమైన శ్రీమద్రామా నుజాచార్యుని దివ్యాజ్ఞ సమస్త దేశములయందు, దిక్కులయందు, అన్ని కాలములయందు అప్రతిహతంగా వర్ధిల్లుతున్నాయి.

# రారెత్తిస్తున్న ఎండలు



నిజామాబాద్,మే2(ఆర్‌ఎన్‌ఎ): జిల్లాలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దాదాపు 42డిగ్రీలకుఎ చేరువలో నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకురావడానికే జంకుతున్నారు. వేడి, ఉక్కపోత ఉండటంతో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎండవేడమితో అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పని నిమిత్తం ఎండలో బయట వెళ్లినప్పుడు తప్పనిసరిగా రక్షణ కవచాలు ధరించాలని, కళ్లకు రక్షణగా కళ్లద్దాలు, నెత్తిన టోపీ, వేడిగాల్పుల నుంచి చెవులు, ముక్కుకు రక్షణగా రుమాలు కట్టుకోవాలని చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా ఎక్కువ నీరును విడతల వారీగా తాగాలని, పుచ్చకాయలు, కొబ్బరినీళ్లు, పండ్లరసాలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొం టున్నారు. ఓఆర్‌ఎస్ పొట్లాలు దగ్గర ఉంచుకుంటే ఉత్తమం. వృద్ధులు, గర్భిణులు, బాలలు ఎండలో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దీంతో చాలామంది తమ పనులు వాయిదా వేసుకుం టున్నారు. ఎండ లేని సమయంలో అంటే ఉదయం 9 లోపు, సాయంత్రం 6 తర్వాత తమ పనులు చేసుకోవడానికి ప్రణాళిక రూపొందిం చుకుంటున్నారు. ఎప్రిల్‌లోనే మండుతున్న ఎండలు మే నాటికి ఎలా ఉంటాయోనన్న భయం సర్వత్రా వ్యక్తమవుతున్నది. వచ్చే వారంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మేరకు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లినా ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మే నెలలో వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. తీవ్రమైన ఎండలతో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారి ఎడారిని తలపింపజేస్తున్నాయి. కోల్‌బెల్ట్ ఏరియాలు ఎండలు మండుతున్నాయి. రామగుండం, పెద్దపల్లి, గోదావరిఖని తదితర ప్రాంతాల్లో ప్రజలు అల్లాడుతున్నారు. ఉదయం ఎనిమిది దాటితేనే ఎండలు భగ్గుమంటున్నాయి.. నాలుగు రోజులుగా భానుడు తీవ్రరూపం దాల్చుతున్నాడు.. పది దాటితే బయటికి వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు. దీంతో ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మధ్యాహ్నం వేళ ప్రధాన రోడ్లన్నీ నిర్మాణుష్యంగా మారుతున్నాయి. మున్ముందు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి.

# కాశ్మీర్‌లో విస్తృత గాలింపు చర్యలు

## ముస్తాక్ ఇంట్లో విరివిగా సోదాలు



శ్రీనగర్,మే2 పహల్గాం దాడి తర్వాత కశ్మీర్‌లో భద్రతా దళాలు గాలింపు చర్యలను వేగవంతం చేశాయి. ఇప్పటికే తప్పించుకున్న నలుగురు ముష్కరుల కోసం గాలింపు చేపట్టిన బలగాలు, వారి మూలాలను ఆరా తీస్తున్నాయి. తాజాగా ఐసీ 814 విమానాన్ని హైజాక్ చేసిన అల్ ఉమర్ ముజాహిద్దీన్ చీఫ్ ముష్తాక్ అహ్మద్ జర్గర్‌ను ఉగ్రవాదులు విడిపించిన నేపథ్యంలో అతని ఇంట్లోను భద్రతా దళాలు సోదాలు చేశాయి. ప్రస్తుతం అతడు పాకిస్థాన్‌లో ఉంటున్నాడు. కీలక ఆధారాల కోసం సోదాలు చేపట్టారు. గత వారం 60 ఇళ్లపై ఎన్‌ఐఏ బృందాలు దాడులు నిర్వహించాయి. ఈసందర్భంగా మొత్తం ఇప్పటివరకు 1900 మందిని ప్రశ్నించాయి. పహల్గాం దాడికి సంబంధించి సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసేందుకు ఎన్‌ఐఏ అత్యాధునిక విధానాలు వినియోగిస్తోంది. శాటిలైట్ ఇమేజ్‌లు, డ్రోన్ దృశ్యాలు, బాధితులు, గుర్రపు స్వారీ ఆపరేటర్ల నుంచి సమాచారం సేకరిస్తోంది. దీంతోపాటు–దాడి జరిగిన ప్రదేశాన్ని హైరిజల్యూషన్ 3డీ మోడల్‌ను కూడా తయారుచేస్తున్నట్లు–తెలుస్తోంది. ఈ మోడల్ దర్యాప్తును కోర్టులో విచారణకు ఉపయోగించనుంది. ఘటనా స్థలం నుంచి ఇప్పటివరకు 40 ఖాళీ తూటాలను దర్యాప్తు బృందాలు స్వాధీనం చేసుకొన్నాయి. అంతేకాదు.. మొబైల్ టవర్స్ నుంచి పాత డేటాను మొత్తం దర్యాప్తు బృందాలు వెలికితీస్తున్నాయి. బైసరన్ లోయలో పర్యాటకులను హత్య చేయాలన్న పథకాన్ని ప్రాథమికంగా లష్కరే తోయిబా రూపొందించిందని జాతీయ దర్యాప్తు సంస్థ ప్రాథమికంగా నిర్ధరణకు వచ్చింది. దీనికి ఐఎస్‌ఐ ఆపరేటివ్‌లు సాయం చేయగా.. దీనికి పాక్‌లోని లష్కరే ప్రధాన కార్యాలయంలో తుదిరూపు వచ్చింది. ఈ మొత్తం దాడికి లష్కరే ఉగ్రవాది హాషీమ్ ముసా, అలీభాయ్‌లు కేంద్రంగా నిలిచినట్లు అంచనా వేసింది. వీరిద్దరూ పాక్ జాతీయులే. ఈ ఉగ్రవాదులకు 2024లో జరిగిన గగనగర్ ఉగ్రదాడితో సంబంధం ఉందని దర్యాప్తు బృందాలు బలంగా విశ్వసిస్తున్నాయి. అయితే వీరు చీనాబ్ లోయ వైపు నుంచి వచ్చి ఉండనందున, అటువైపు వెళ్లి ఉండకపోవచ్చని భావిస్తున్నాయి. ఇకపోతే ?వరుసగా 8వ రోజు కూడా పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. అంతర్జాతీయ సరిహద్దుల వెంట కాల్పులు జరిపింది. వీటిని భారత్ బలంగా తిప్పికొట్టింది. దీంతోపాటు సరిహద్దుల వెంట ఉన్న బంకర్లను శుభ్రం చేసి.. స్థానికులు ఆశ్రయం పొందేందుకు వీలుగా సిద్ధం చేస్తున్నారు.

# పాక్ గగనతలం మూసివేత

## ఎయిరిండియాకు భారీ నష్టాలు




న్యూఢిల్లీ,మే2 పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత పాకిస్థాన్–భారత్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్న క్రమంలో పాక్ గగనతలం మూసివేతతో ఎయిరిండియాకు భారీగా నష్టాలు వస్తున్నాయి. పాకిస్థాన్‌పై భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలను నిలిపివేసింది. అనంతరం పాకిస్థాన్ వీసాలను రద్దు చేసింది. అంతేకాకుండా అటారీ సరిహద్దు మూసివేసింది. దీనికి బుదులగా పాకిస్థాన్ తన గగనతలాన్ని మూసివేసింది. తమ వైపు విమానాలు రాకుండా అడ్డుకుంది. అయితే దీని కారణంగా ఎయిరిండియా భారీ నష్టాలను ఎదుర్కొంది. పాక్ గగనతలం ఏడాది పాటు మూసివేతతో ఎయిరిండియా సంస్థకు రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లనుందని జాతీయవార్తా సంస్థ వెల్లడించింది. ఎయిరిండియా సహా ఇండిగో, స్పైస్‌జెట్ వంటి విమానయాన సంస్థలు తాజాగా సూచనలు, సలహాలను పౌర వైమానిక శాఖకు తెలియజేశాయి. ఈ నేపథ్యంలో వీటిని పరిశీలించి తగిన పరిష్కారం వెతికే పనిలో ఆ శాఖ నిమగ్నమైంది. ఏడాది పాటు పాక్ గగనతలం మూసివేస్తే సుమారు 600 మిలియన్ డాలర్లు అంటే రూ.5 వేల కోట్ల నష్టం వాటిల్లుతుందని ఎయిరిండియా పేర్కొంది. వైమానిక సంస్థలకు వారానికి రూ.77 కోట్ల అదనపు భారం పడొచ్చని అంచనా వేస్తున్నారు. ఇక భారత్ కూడా గత బుధవారం నుంచి పాకిస్థాన్ విమానాలకు మే 23వ తేదీ వరకు గగనతలం మూసివేసింది.

# పద్మనాభస్వామి ఆలయం చుట్టూ జటాధర

టాలీవుడ్ స్టార్ హీరో సుధీర్ బాబు నటిస్తున్న పాథలాజికల్, నేచురల్ థ్రిల్లర్ మూవీ 'జటాధర'. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రైన్ అంజలి, శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీ స్టూడియో సమర్పణలో కె.ఆర్.బన్సాల్, ప్రేరణ అరోరా సంయుక్తంగా మూవీని నిర్మిస్తున్నారు. అనంత పద్మనాభ స్వామి ఆలయం కథాంశంతో మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాతో.. బాలీవుడ్ బ్యూటీ- సోనాక్షి సిన్హా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. ఈ మూవీలో పవర్ ఫుల్ రోల్‌లో ఆమె కనిపించబోతున్నట్లు ఆమె లుక్ చూస్తే తెలుస్తోంది. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది.. ఇక ఈ సినిమాలో విలన్ గా రోహిత్ పాఠక్ నటిస్తున్నాడు. 'ఖాకీ', 'సీటీ-మార్','సీతా రామం', 'వీర సింహారెడ్డి', 'వాల్తేరు వీరయ్య' వంటి హిట్ సినిమాల్లో తన విలనిజంతో ఆకట్టుకుని తెలుగులో బాగా పాపులర్ అయ్యాడు. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' సినిమాలో కూడా ఓ విలన్ గా నటిస్తున్నాడు. అయితే తాజా సమాచారం ప్రకారం 'జటాధర' లో రోహిత్ కి భార్య పాత్రలో మహేష్ బాబు మరదలు శిల్పా శిరోద్కర్ కనిపించనుందట. ఈమె రోల్ కూడా చాలా పవర్ఫుల్‌గా ఉంటుందని సమాచారం. త్వరలోనే ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా వదిలే అవకాశం ఉంది.




# హిట్ టాక్ దక్కించుకున్న రైడ్-2




ఇటీవలి కాలంలో బాలీవుడ్ చిత్రాలు పెద్దగా సక్సెస్ సాధించింది లేదు. ఖాన్ హీరోల సినిమాలకి కూడా ఆదరణ దక్కడం లేదు. దాంతో బాలీవుడ్ పని ఖతమైనట్టే అని అందరు అనుకుంటున్నారు. కాని ఇప్పుడు సీనియర్ హీరో అజయ్ దేవగణ్.. బాలీవుడ్‌కి ఊపిరి పోసాడు. ఆయన నటించిన రైడ్ 2 చిత్రం మంచి హిట్ టాక్ దక్కించుకోగా, తొలి రోజు బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లే రాబట్టింది. అజయ్ దేవగన్, రితేష్ దేశ్‌ముఖ్ నటించిన రైడ్ 2 చిత్రం మొదటి రోజు 18.25 కోట్ల వసూళ్లు సాధించింది. రైడ్ 2 మూవీ 2018లో వచ్చిన రైడ్‌కి సీక్వెల్ గా రూపొందింది. రైడ్ 2 చిత్రం ఐటీ- రైడ్స్ ప్రధానంగా తెరకెక్కగా, ఇందులో సౌరభ్ శుక్లా విలన్ పాత్ర పోషించారు. అదే సమయంలో, రైడ్ 2లో రితేష్ దేశ్‌ముఖ్ విలన్ పాత్రలో నటించారు. దర్శకుడు రాజ్‌కుమార్ గుప్తా రైడ్ 2 చిత్రాన్ని 48 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించగా, ఈ చిత్రానికి భూషణ్ కుమార్, రజత్ కపూర్, సౌరభ్ శుక్లా, సుప్రియా పాఠక్, అమిత్ సైల్, యశ్‌పాల్ శర్మ, గోవింద్ నామ్‌దేవ్, బ్రిజేంద్ర కాలా ప్రధాన పాత్రల్లో నటించారు. తొలి రోజు ఈ చిత్రం మంచి వసూళ్లే రాబట్టగా, వారాంతంలో మరిన్ని వసూళ్లు రాబడుతుందని అంటున్నారు.

# నటనకు గుడ్‌బై చెప్పేస్తానేమో: అజిత్



కోలీవుడ్ స్టార్ హీరో, పద్మ భూషణ్ అజిత్ కుమార్ తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. ఆయన నటించిన చాలా సినిమాలు తెలుగులో రిలీజై ప్రేక్షకులని ఎంతగానో అలరించాయి. ఇటీవల అజిత్ సినిమాల కన్నా కూడా మోటార్ రేసింగ్ పై ఎక్కువగా దృష్టి సారించాడు. మోటర్ రేసింగ్‌లో తల ఎన్నిసార్లు గాయపడ్డా కూడా దానిని వీడడం లేదు. అయితే తాజాగా ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇప్పుడు అభిమానుల్లో ఆందోళన కలిగిస్తుంది. ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. నేను ఎప్పుడు నటన నుండి వైదొలుగుతానో తెలియదు. బలవంతంగా వీడాల్సి రావచ్చు. నేను ఏ విషయాన్నైన కూడా తేలికగా తీసుకోకూడదు అనుకుంటు-న్నా. ప్రేక్షకులు నా నటన గురించి ఫిర్యాదు చేస్తారేమో, అప్పుడు వైదొగలగక తప్పదు. ఒకవేళ నన్ను అంతా ఆదరిస్తున్నప్పుడే తప్పుకుంటానేమో. జీవితం చాలా విలువైనది. నేను నా కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. నా స్నేహితులు క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. అలాంటి వారిని చూసినప్పుడు జీవితం విలువ ఏంటో అర్థమవుతుంది. సమయాన్ని వృధా చేయకుండా నా లైఫ్‌లోని ప్రతిక్షణాన్ని ఆస్వాదించాలని అనుకుంటున్నా అని అజిత్ అన్నారు. తాను యాక్సిడెంటల్ స్టార్ అని అన్నాడు

# స్పిరిట్ కోసం

## వంగా ముమ్మర యత్నాలు






ప్రభాస్ నటించబోయే సినిమాలలో సందీప్ రెడ్డి వంగాతో చేస్తున్న స్పిరిట్ కోసం అభిమానులు ఎదురు చేస్తున్నారు. ఇప్పటికే దర్శకుడు సందీప్ రెడ్డి వంగ ప్రీ ప్రొడక్షన్ వర్క్‌తో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం కొత్త నటీనటులను ఫైనల్ చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు ప్రభాస్ ఫౌజీ. రాజసాబ్ షూటింగ్స్ పూర్తి చేసేలా జెట్ స్పీడ్‌లో ఉన్నాడు. వీలైనంత త్వరగా స్పిరిట్‌ను సెట్స్ పైకి తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నాడు వంగా .ఈ సినిమాలో ఫస్ట్ టైం పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు ప్రభాస్. కానీ ఇప్పుడు ఈ సినిమాపై రకరకలా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రభాస్ ముందుగా రాజాసాబ్, ఫౌజీ సినిమాలను ఫినిష్ చేసి ఆ తర్వాత ప్రశాంత్ వర్మ సినిమా స్టార్ట్ చేస్తాడని ఆ వెంటనే నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో కల్కి 2 చేసి లైన్ లోనే సలార్ 2 ను కూడా చేసేలా ప్లానింగ్ జరుగుతోందట. ఇవన్నీ ఫినిష్ అయ్యాకే సందీప్ రెడ్డి వంగతో స్పిరిట్ ఉంటుందని టాక్ నడుస్తోంది. అయితే ఇవన్నీ ఫేక్ అని విశ్వసనీయ సమాచారం. సందీప్ రెడ్డి వంగా మరే ఇతర సినిమాలు చెయట్లేదు. ఇటీవల ఆయన కథ చెప్పడానికి రెండుసార్లు చెన్నైకి వెళ్లి విజయ్ సేతుపతితో చర్చించారు. ప్రస్తుతం సేతుపతి గ్రీన్ సిగ్నల్ కోసం సందీప్ ఎదురు చూస్తున్నారు. అలాగే ఈ సినిమాకు సంబంధించి మ్యూజిక్ సిట్టింగ్ చాలా కాలం క్రితం ప్రారంభమయ్యాయి. మరోవైపు లొకేషన్స్ వేటకూడా కొనసాగిస్తున్నాడు సందీప్. అందులో భాగాంగానే 4 స్థానాలను ఖరారు చేశారని కూడా తెలిపారు.

# రెండు ఓటిటిల్లోకి ఓదెల-2 మూవీ

ఇటీవల విడుదలైన 'ఓదెల 2' మూవీ ఓటిటిలోకి వచ్చేసింది. తమన్నాతో పాటు హెబ్బాపటేల్, వశిష్ట ఎన్ సింహా, మురళీ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ మూవీకి డైరెక్టర్ సంపత్ నంది కథను అందించాడు. ఈ మూవీకి అశోక్ తేజ దర్శకత్వం వహించాడు. ప్రేతాత్మకు, నాగసాధువుకు మధ్య పోరాటం నేపథ్యంలో సంపత్ నంది ఈ కథను రాసుకున్నారు. ఈ నెల 17న రిలీజైన ఈ మూవీ లో ప్రతి ఒక సీన్ డైలాగ్.. భయనకం గానే ఉన్నాయి. ప్రేక్షకులు కూడా బాగా ఎంజాయ్ చేశారు. ముఖ్యంగా తమన్నా ఎంట్రీ ఇచ్చిన తర్వాత కథలో కొంత వైవిధ్యం కనిపిస్తుంది. మునుపెన్నడూ చూడని విధంగా తమన్న తనలోని కొత్త కోణాని చూపించింది. మొదటి భాగంలో కొంత అడల్ట్ కనిపించినప్పటికి.. ఈ రెండో భాగం మాత్రం చాలా డీసెంట్‌గా తీశాడు. కానీ కొంత మంది రొటీన్ స్టోరీలైన్‌తో పాటు ప్రేతాత్మతో నాగసాధువు పోరాటాన్ని పవర్‌ఫుల్‌గా చూపించలేకపోయాడు డైరెక్టర్ అంటూ కామెంట్స్ వినిపించాయి. అయినప్పటికి నాగసాధువుగా తమన్నా యాక్టింగ్‌కు మాత్రం ప్రశంసలు దక్కాయి.ఇక తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ క్షి రిలీజ్ కు సిద్ధం అయింది. ఓదెల 2 మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకున్నది. ఈ నెల 16 నుంచి మూవీ స్ట్రీమింగ్ కానున్నట్లు-సమాచారం. దీని గురించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అయితే అమెజాన్ ప్రైమ్‌తో పాటు- ఆహా ఓటీటీలోనూ ఓదెల 2 మూవీ స్ట్రీమింగ్ కానుంది. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.



# బాకాసుర రెస్టారెంట్ పోస్టర్ విడుదల




కొన్ని రోజులుగా కమెడియన్ ప్రవీణ్ రెస్టారంట్‌ను ప్రారంభించనున్నారనే వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. అయితే ఇదంతా ఓ సినిమా కోసమేనని క్లారిటీ వచ్చేసింది. ఆయన ఏ బిజినెస్ ప్రారంభించడం లేదు. అది సినిమా పేరు మాత్రమే. ఈ విషయాన్ని తెలుపుతూ 'బకాసుర రెస్టారెంట్' ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకుదన్నారు. కమెడియన్ ప్రవీణ్, వైవా హర్ష ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్'. శుక్రవారం ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్, ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రం ఎస్‌జే మూవీస్ పతాకంపై రానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు మాట్లాడుతూ.. హంగర్ కామెడీ ఎంటర్-టైనర్‌గా ఈ చిత్రం రానుందన్నారు. ప్రవీణ్ కెరీర్‌లోనే గుర్తుండిపోయే చిత్రమవుతుందన్నారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుందన్నారు.